


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## సమస్యల పరిష్కారమే పోలీసు దివస్



**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 6, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు పరేడ్ గ్రౌండ్‌నకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది(సివిల్, ఏఆర్‌అండ్ హోంగార్డ్స్) నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించి తదుపరి కవాతును వీక్షించారు. తరచుగా డిజాస్టర్ అయితే సహించేది లేదని, అనవసరంగా గైర్హాజరు కావద్దని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న శాఖాపరమైన ఓఈ(ఓరల్ ఎంక్వైయిరి) ఫైల్స్ పూర్తి చేయాలని ఆదేశాలు.. త్వరలోనే ఓఈ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పోలీసు సంక్షేమ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి అనంతరం సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి డిజర్సన్, బదిలీలు, ఈఎల్‌ఎఫ్‌పీ భద్రత లోన్, అనారోగ్యం తదితర అర్జీలను స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి, అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి, ఏఎస్పీ(క్రైమ్) ప్రసాద్, ఏఆర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళనలు



**నెల్లూరు,అక్టోబరు6 ప్రభాతవార్త-విద్య** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 9నుండి వారం రోజులపాటూ ఆందోళణ కార్యక్రమాలను చేపట్టనున్నామని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక సిపిఐ పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో వామపక్ష పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాటా ్లడుతు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరి ్చపోవటం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించిన ఆయన నేడు కేంద్రం ఒత్తిడికి లొంగిపోయి సా ్మర్ట్ మీటర్స్ పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. సిపిఎం నాయకులు నగేష్ మాట్లాడుతు ఈ స్మార్ట్‌మీటర్ల తయారీ బాధ్యతను అదానీ కంపెనీలకు అప్పగించి ప్రజల సొమ్మును కార్పొరేట్ కంపెనీలను దోచి పెట్టటం నీతిమాలిన వ్యవహారమని దుయ్యబట్టారు. కేంద్రం చేతులో ఆటబొమ్మలా మారిన ముఖ్యమంత్రి చేతకాని తనాన్ని ప్రజలకు వివరించేందుకు వారం రోజులు పాటూ వివిధ ఆందోళణ కార్యక్రమాలను చేపట్టి 2024 ఎన్నికల్లో వైకాపాకు తగిన బుద్ధి చెప్పే విదంగా ప్రజలను చైతన్య వంతులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకలు అరిగెల నాగే ంద్రసాయి , సయ్యద్ సిరాజ్, సిపిఐ ఎంఎల్ నాయకులు పసుపులేటి యానాదయ్య, లక్ష్మీరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం నందిపోగు రమణయ్య, ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్ తదితరులుపాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహనా సదస్సు



**మర్రిపాడు,అక్టోబర్6,ప్రభాతవార్త:** డిసిపల్లి పొగాకు బోర్డ్ వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం పొగాకు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు బోర్డ్ రీజనల్ మేనేజర్ లక్ష్మణరావ్, పొదలకూరుకు చెందిన ఎఆర్ఎస్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావ్, నెల్లూరు కె.వి.కెకు చెందిన శాస్త్రవేత్త శివజ్యోతి, మండల వ్యవసాయాధికారి రామ్మోహన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు ధరలు వివిధ దేశాల్లో పొగాకు సాగు, దిగుబడి, నాణ్యత, అనేక అంతర్జాతీయ అంశాలపై ఆధారపడి ఉంటాయన్నారు. పొగాకు ధరలు స్థిరమైన ఆదాయ వనరులుగా పరిగణించరాదని, పొగాకు పంటను పొగాకు బోర్డ్ అనుమతించిన విస్తీర్ణంలో బ్యారన్‌కు 2.9 హెక్టార్లలో మాత్రమే సాగుచేయాలన్నారు. పొగాకు పంట పెరగడం వలన ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొగాకు పంటను తగ్గించి ప్రనత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ప్రతి రైతు భూసారాన్ని పెంచుతూ పచ్చిరొట్ట ఎరువులు తప్పనిసరిగా పెంచుకోవాలన్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటగా కంది, మినుము, శెనగ వంటి పప్పుధాన్యాలను పండించి అధిక లాభాలు పొందాలన్నారు. చిరుధాన్యాలు జొన్న , సజ్జ, రాగి , పామాయిల్, వేరుశనగవంటి పంటలను పండించాలన్నారు. వీటికి ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పలు రకాల పథకాలు ఇస్తుందని వాటిని ప్రతి రైతు సక్రమంగా వినియోగించుకోవాలని , విత్తనాలు, ఎరువులను ఆర్‌బికె ద్వారా సరఫరా చేస్తుందన్నారవు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే సియం జగన్ లక్ష్యం



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా వుందని కావలి ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని వెంగళరావునగర్ శ్రీ పొట్టి శ్రీరా ములు మున్సిపల్ పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు ముఖ్యఅతిథులుగా పాల్గొ్న్నా రు. ఈ కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాలింతలకు పౌష్టికా హారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. పేద వారికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గాంధీజీ కలలను సాకారం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వైద్యాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమం పేద ప్రజలకు ప్రవేశపెట్టడం దేశం మొత్తం సియం జగన్మోహన్‌రెడ్డిని హర్షిస్తున్నారన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి ఈ రాష్ట్ర ప్రజలకు అండగా వుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ కిరణ్, కావలి పట్టణ జెసిఎస్ కన్వీనర్ కనపర్తి రాజశేఖర్, వైసిపి నాయకులు పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్, కుందుర్తి శ్రీనివాసులు, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, వైద్యులు, వైద్య సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దీవెనలతో గడపగడప ప్రచారం పూర్తి- ఎమ్మెల్యే ప్రసన్న



**ఇందుకూరుపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త** ప్రజా దీవెనలతో తాను గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మొత్తలు తోటలో శుక్రవారం నియోజకవర్గ వైకాపా బాధ్యులు స్థానిక నేతలు అధిక సంఖ్యలో విచ్చేసిన కార్య కర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి విలేకర్ల సమా వేశం నిర్వహించి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అధికార అనధికార పార్టీ శ్రేణులకు పాదాభివందనం చేశారు. 2022 ఆగష్టు1 శ్రీ జొన్నవాడ కామాక్షమ్మ ఆశీర్వా దములతో ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యక్రమం మైపాడు శివాలయంలో పరమ శివుని కృపతో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 86 సచివాలయాల ద్వారా లక్ష 12 గడపలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. సచివాలయాలకు కేటాయించిన రూ.20లక్షల వంతున రూ.17 కోట్ల 20 లక్షల మేర అభివృద్ధి పనులు జరిపినట్లు శాసనసభ్యులు వివరించారు. భారతదేశంలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానానికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్య మంత్రిగా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేను అభినందించి మెమెంటోలు అందజేశారు. మండల వైకాపా అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, ఎంపీపీ గందల్ల శంకరయ్య, జడ్పీ వైస్ చైర్మన్ విజయలక్ష్మీ, స్థానిక యువనేత దువ్వూరు కళ్యాణ రకెడ్డి, గునుపాటి సురేష్‌రెడ్డి, దువ్వూరు మధుసూద న్‌రెడ్డి, కైలాసం శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ముఖ్య నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో పారిశుధ్యచర్యలు

**వలేటివారిపాలెం అక్టోబరు 6, ప్రభాతవార్త** పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి దోహదం చేస్తు ందని పోలినేనిపాలెం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి అన్నారు. గ్రామంలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో పారిశుధ్యచర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో దోమల నివారణ నిమిత్తం ఫాగింగ్ చర్యలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్ధపదార్ధాలను దూరంగా ఉంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



**వెంకటాచలం అక్టోబర్ 6 ప్రభాతవార్త** ప్రతి పేదవాడికి సంపూర్ణమైన ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల వద్దకు నేరుగా తీసుకొని రావడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు. మండల పరిధిలోని కాకుటూరు, కురిచర్లపాడు గ్రామాలలో శుక్రవారం పర్యటించారు. కాకుటూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతు కార్పోరేటు వైద్యంతో సమానంగా పేదలకు గ్రామంలోని వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన శస్త్రచికిత్సలు చేసేందుకు జగనన్న ఆరోగ్య శ్రీ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు ఆరోగ్య భద్రత కల్పించాలని సంకల్పంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతి ఇంట్లో సర్వే నిర్వహించి అనంతరం వైద్యశిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి పేదల గుండెలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ధనవంతులతో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఘనత దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కితే తండ్రికి మంచి రెండు అడుగులు ముందుకు వేసి వైద్యరంగంలో విప్లవాత్మక మైన మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం కురిచర్లపాడులో సచివాలయం, మినరల్ వాటర్‌ప్లాంట్, సిసిరోడ్లుకు మంత్రి ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని అమలుచేసి ధైర్యంగా ప్రజల ముందుకు వెళుతున్నామని అన్నారు. 3.50 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవం నిర్వహించారు. సచివాలయం ,వాలింటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ఎవ్వరు ఎక్కడికి వెళ్లకుండా ఇంటి వద్దకే పథకాలను అందించన ఘనత జగనమోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. జనవరి నుండి 3 వేల రూపాయాలు పెన్షన్ అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలను పూర్తి స్థాయిలో నెరవేర్చి ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని ప్రజలు ఆలోచించి నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఎంపిపి మందా కవిత, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, ఎంపిడిఓ రమేష్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య, సర్పంచ్ అక్బర్‌బాషా, మండల కన్వీనర్ మోహన్‌నాయుడు, రామచంద్రయ్య పాల్గోన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం



**సీతారామపురం అక్టోబర్ 6 ప్రభాతవార్త** సీతారామపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హరినారాయణ్ ,జాయింట్ కలెక్టర్ కూర్మనాద్, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను సంబందిత అధికారులకు ఇచ్చి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతు మే 9 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు తెలిపారు. అందులోభాగంగానే గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాలలో ముందుగానే షేడ్యూల్ ప్రకటించి ప్రతి బుధవారం ,శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించడం సంతృప్తి కర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించిన తరువాత ముఖ్యమంత్రి కార్యాలయం వారు కూడా అర్జీదారుడుకి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పట్ల అర్జీదారుడు సంతృప్తి చెందాడో లేదో తెలుసుకుంటున్నారని చెప్పారు. సీతారామపురంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని వివిధ సమస్యలపై 290 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, అసైన్‌మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఇండ్ల స్థలాలకు సంబందించి 90 రోజుల స్కీమ్‌లో అర్హులందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని అసైన్‌మెంట్ భూములకు సంబందించి పట్టాలు కూడా అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అలాగే రెండు జాతీయ రహదారుల నిర్మాణానికి సంబందించి నష్టపరిహారం అందించాలని రైతులకు ఇది వరకే తమ దృష్టికి తీసుకొని వచ్చారని ప్రస్తుతం మరలా అర్జీలు అందించారని చెప్పారు. ఈ విషయమై పరిశీలించి చట్టప్రకారం నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. మండల కేంద్రాలలో షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ వి.చిరంజీవి, డిపిఒ సుస్మితారెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఒ పెంచలయ్య, ఆర్‌డిఒ అరుణకుమారి, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్‌పీడిలు సాంబశివారెడ్డి, వెంకట్రావ్, నాగరాజు, సర్వేరికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, సిపిఒఎస్ రాజు, డిటిసి చందర్, ఆర్‌టిసి ఆర్‌ఎం శేషయ్య, సమాచార శాఖ డిడి సదారావు, పలువురు జిల్లా అధికారులు మండలాదికారులు పాల్గోన్నారు.

# ఆర్టీసి కార్గో అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమిష్టి చేయాలి



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** ఆర్టీసి కార్గో విభాగం ఆదాయం పెంచేందుకు ఆర్టీసి అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి చేయాలని ఏపియస్ ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో కార్గో అభివృద్ధి కమిటీ కావలి డిపోని సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51 వేల 488 మంది కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్పు చేయడంతో వారి జీతాలు సకాలంలో ప్రభుత్వ ఖజానా నుండి చెల్లింపబడుతున్నాయని తెలిపారు. బస్సులు నడపడం ద్వారా వచ్చిన ఆదాయంతో 2 వేల 500 రూపాయలు ఆర్టీసీ అప్పులు తీర్చడం జరిగిందన్నారు. కార్గో విభాగం, తదితర వాణిజ్య ఆదాయం ద్వారా వచ్చే మొత్తం కార్మికుల సంక్షేమానికి వినియోగిస్తున్నామని తెలిపారు. సరకు రవాణా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 250 రూపాయలు వస్తుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం వెయ్యి కోట్ల పెంచేందుకు కార్గో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి అన్ని జిల్లాల్లో పర్యటించి అక్కడ వినియోగదారులు, సిబ్బంది సలహాలు తీసుకుంటున్నామన్నారు. కావలి డిపో కార్గో విభాగం పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కావలి వస్త్ర వ్యాపారుల కోరిక మేరకు త్వరలోనే టుపే చెల్లింపులు పునఃప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసీకి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 9 వేల 678 కోట్లు కేటాయించి సామాన్య ప్రయాణికుడు కూడా విలాసవంతమైన, సురక్షితమైన ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో డీజల్ బస్సుల స్థానంలో దశల వారీగా ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఆర్టీసీ సిబ్బందికి మెరుగైన పెన్షన్ అందించనున్నారని తెలిపారు. చనిపోయిన ఉద్యోగుల భార్య లేదా పిల్లలకు ఆర్టీసీ సంస్థలో ఖాళీ లేనందున ప్రభుత్వ విభాగాలలో, సచివాలయ నందు కారుణ్య నియామకాలు చేపట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని చంద్రబాబునాయుడు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న రవాణా సంస్థ ఉచిత ప్రయాణ హామీతో ఆర్టీసీ ప్రగతి చక్రం తిరిగి తిరోగమనంలోకి వెళ్లే అవకాశం వుందన్నారు. ప్రభుత్వ మన్ననలు, ప్రయాణికుల ఆదరాభిమానాలు పొందే విధంగా సంస్థ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన కోరారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞత కలిగి వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్గో అభివృద్ధి కమిటీ సభ్యులు గుంటూరు జిల్లా ఎటియం(కమర్షియల్) సురేష్‌కుమార్, ఎయం(పర్సనల్) రాజశేఖర్, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కె.వి.ఆర్.బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పి.ఆర్.ఖాన్, పి.జనార్దన్‌రావు పాల్గొన్నారు.

# కాకాణి మాట వింటే జైలే గతి: సోమిరెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట వింటే ఏ అధికారికైనా జైలు పాలవడం తధ్యమని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి మాటలు విని పొదలకూరు మండలంలోని వెంకటేశ్వరపట్టపాళెం, కొత్తపట్టపు పాళెంకి చెందిన గ్రామ నత్తానికి చెందిన భూమిలో రూ.1కోటి విలువ చేసే రొయ్యలను ధ్వంసం చేసి అది గ్రామనత్త భూమి కాదు, అది ఫారెస్టు భూమని, ఆభూమిలో పెంచుతున్న రొయ్యలను ధ్వంసం చేసి, ఆ గ్రామస్తులు తెచ్చుకున్న కోర్టు స్టేని సైతం ధిక్కరించిన డిఎఫ్ఓ మంగమ్మ, రేంజర్ మారుతిప్రసాద్‌లకు ఒకొక్కరికి రూ.లక్ష జులుమాన వేసిందన్నారు. డబ్బులు కట్టకపోతే వారికి 15రోజులు సివిల్‌జైలోర్ల ఉండాల్సి ఉంటుందన్నారు. కాకాణి వలన అధికారులు డిప్యూటీ డిఎఫ్ఓ మంగమ్మ, మారుతిప్రసాద్‌లు ప్రమోషన్స్ కూడా ఆగిపోయాయన్నారు. కాకాణి మాటలు విన్న అధికారుల జీవితాలపై బ్లాక్‌మార్క్ పడిపోయిందన్నారు. వెంకటేశ్వరపట్టపుపాళెం, పట్టపుపాళెంలకి చెందిన గ్రామనత్తం భూమిలో సాగుచేసుకుంటున్న రొయ్యల గుంటలపై వచ్చే ఆదాయంతోనే వారు గ్రామ జాతర చేసుకునే వారని, గోవర్ధన్‌రెడ్డి వల్ల గత రెండేళ్ళ నుంచి జాతర చేసుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ స్వాతి, వెంకటాచలంలోని ఐదుమంది అధికారులు, ఆరుమంది తహశీల్దార్లపై ఉన్న ఆరోపణలను విచారించమని ఆదేశాలు ఉన్నాయన్నారు. అదికారులను టిష్యూ పేపర్ల వాడుకుంటాడనడానికి నిదర్శనం తహశీల్దార్ స్వాతేనని, పొదలకూరులో గోవర్ధన్‌రెడ్డి మాటలు విని భూముల విషయంలో కలుగచేసుకుని సస్పెండ్ అయిందని, ఉద్యోగం ఇప్పించాలని గోవర్ధన్‌రెడ్డి ఇంటికి వెళ్ళిన ఆమెను ఇంటి లోపలికి కూడా రానియ్యకుండా వెళ్ళిపొమ్మని తిరిగి పంపించిన ఘనుడన్నారు. జగన్ మాట విన్న ఐఏఎస్ లక్ష్మి జైలుకి వెళ్ళి తిరిగి నడవలేని పరిస్థితిలో మోకాళ్ళ మీద దోగాడతా బయటకు వచ్చిందని గుర్తుచేశారు. అధికారులను కాకాణి తన స్వప్రయోజనాల కోసం టిష్యూ పేపర్లులాగా వాడుకుంటూ పారేస్తున్నాడని మండిపడ్డారు. ఈ విషయాలను అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. పేదవాళ్ళకు అసైన్డ్‌భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే వాటిని పేదలకు అందకుండా ఆభూములను కొని వాటిని తమ పేర్లమీద పట్టాలుగా మార్చుకుంటున్నారని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. రామదాసు కండ్రిగ వద్ద ఉన్న 57ఎకరాల అసైన్డ్‌భూమిని ఆయన అల్లుడి కోసం కోటి విలువ చేసే దానిని రూ.15లక్షలకు తీసుకున్నాడన్నాడని సోమిరెడ్డి ఆరోపించారు. ఈ జిల్లాలో భూకుంభకోణం జరుగుతోందని దానిని ప్రోత్సాహించేవారిని, దానికి పాల్పడే వారిని ఎవ్వరినీ వదలబోమన్నారు. విఆర్వో దగ్గర నుంచి కలెక్టర్ వరకు అసైన్డ్‌భూముల విషయంలో అన్యాయం చేస్తే వదిలే ప్రసక్తే లేదని చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఇకనైనా అధికారులు నీతి నిజాయితీగా పనిచెయ్యాలని, రాబోయేది మా టీడీపీ ప్రభుత్వమేనని ఎక్కడైనా ప్రజలకు అన్యాయం జరిగిందని తెలిస్తే ఎవ్వరినైనా వదలబోమని ఖరాఖండిగా చెప్పారు.

## మక్తాపురం పెన్నానది నుండి ఇసుక అక్రమరవాణా



**సంగం అక్టోబర్ 6ప్రభాతవార్త** సంగం మండలం మక్తాపురం గ్రామం నుండి నిత్యం సుమారు 7ట్రాక్టర్లు పెన్నానదిలో నుండి ఇసుక అక్రమరవాణా చేస్తున్నారు. పోలీస్,రెవిన్యూ,సెబ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మక్తాపురం వద్ద పెన్నానది మలుపు తిరిగి వుంటుంది. నదిలోకి ట్రాక్టర్లు వెల్లేందుకు అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక తోలేవారు పొర్లుకట్టలు తెగగొట్టి నదిలో కల్లు ఇసుక ఎత్తుకొని పోతున్నారు. గతంలో పెన్నానదికి వరదలు వచ్చి అనేక చోట్ల ఇటువంటి బాటల వల్ల నది ప్రవాహం గ్రామాలలోకి వచ్చి గ్రామాలు జలమయమైయ్యాయి. రాబోయేది వర్షాకాలం ఏమాత్రం అక్రమ ఇసుక తరలించే వారు చేసిన బాటలనుండి వరద నీరు గ్రామాలపై పడితే ప్రధానం అన్నారెడ్డిపాళెం. అరవపాళెం తదితర గ్రామాలు జలమయం అయ్యే అవకాశం ఉంది.నిత్యం అక్రమంగా తరలిపోతున్న ఇసుక ట్రాక్టర్లను చూసి ప్రజలు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ ,పోలీస్,సెబ్ అధికారులు మక్తాపురం నుండి అక్రమంగా తరలిపోతున్న ఇసుక రవాణాను పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక అక్రమరవాణా రాత్రిలు జరగతుంది.అధికారులు మాత్రం పగలు గస్తీ కాస్తున్నారు.దీనివల్ల ప్రయోజనం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. ట్రాక్టర్ల నెంబర్ ప్లేట్లకు రంగు వేసు తోలుతున్నారని తెలుస్తోంది.

## ప్రజామోదంలో టాప్ ప్లేస్‌లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వివిధ వర్గాల నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల నుండి చేయించిన సర్వే నివేదికలను 2024లో వైసిపి అభ్యర్థులుగా పోటీ చేయిచున్న వారికి స్వయంగా అందజేశారు. కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కూడా సర్వే నివేదికను ముఖ్యమంత్రి అందజేశారు. మొత్తం 699 పేజీలతో కూడిన కావలి నియోజకవర్గ నివేదికలో ప్రజలతో గౌరవభావంతో కలిసిపోయి సోదరభావంతో అందరిని పలకరించే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విలక్షణ విధానం ఆ సర్వేలో టాప్‌ప్లేస్‌లో అద్భుతమైన ప్రజామోదం దక్కింది.

**రాష్ట్ర అంచనాల కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ సభ్యులుగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కావలి పట్టణ ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## మచ్చలేని నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**కావలి, అక్టోబరు 6 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు మచ్చలేని నేతగా పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఏదో ఒక రకంగా మచ్చ తీసుకురావాలని లేనిపోని నిందలు వేసి అక్రమంగా అరెస్ట్ చేశారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా శుక్రవారం 21వ రోజు రిలేనిరాహారదీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. చంద్రబాబునాయుడుని కిరాతకంగా, దుర్మార్గంగా, అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎటువంటి అక్రమాలు జరగలేదని, ఆయనకు మచ్చ తేవాలనే అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ఆయన అక్రమ అరెస్ట్‌ని యావత్ రాష్ట్ర ప్రజలు ఖండిస్తూ సియం జగన్మోహన్‌రెడ్డిని అసహ్యించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి అనే దానికి అర్థం లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల్లో చైతన్యం పెరిగిందని సియం జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపి టిడిపిని గెలిపించుకోవడానికి సిద్దంగా వున్నారని తెలిపారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నారా బ్రాహ్మణి యువగళం చేపడతారన్నారు. నారా భువనేశ్వరి బస్సు యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి 175కి175 సీట్లు వచ్చి తీరుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పతనం మొదలైందని ఆయన జీవితంలో ముఖ్యమంత్రి కాదని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, దావులూరు దేవకుమార్, రఫీ అహ్మద్, గొట్టిపాటి రాము, మక్కి శ్రీహరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక అవివాహిత ఆత్మహత్య



**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం పంచాయతీ రామచంద్రాపురం కాలనీకి చెందిన పోట్లూరి అనూష (21) మతి స్థిమితం లేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఈ ప్రాంతంలో నెలకొంది. గత సంవత్సరాలుగా అనూష మానసిక స్థితి సరిగా లేక మందులు మింగుతూ జీవితాన్ని వెల్లదీస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇంట్లో అందరూ పనులకు వెళ్లడంతో ఇదే అదునుగా చూసు కుని అనూష ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం 10 గంటల ప్రాంతంలో అనూష తల్లి ఫోన్ చేస్తే ఎటువంటి సమాచారం రాకపోవడంతో పక్క ఇంటి వారిని ఇంట్లో వెళ్లి చూడమనగా అనూష ఉరి వేసుకున్న దృశ్యం కనబడింది. హుటాహుటిన గ్రామస్తులు అనూషను కోవూరు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందిందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అనూష గత కొద్ది కాలంగా బ్యూటీషియన్ ట్రైనింగ్ కోర్సు నేర్చుకుంటుంది. తల్లికూలీ నాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. చేతికి వచ్చిన కూతులు ఆకస్మికంగా మృతిచెందడంతో ఆ తల్లి పడే బాధ వర్ణణాతీతంగా మారింది. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు.

## కార్యకర్తల సంక్షేమం కోసమే జగనన్న ఉచిత ప్రమాద భీమా



**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైసీపీ తరపున ఉచిత ప్రమాద భీమా గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్లకు కల్పిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయం-1లో శుక్రవారం గృహ సారథులకు , సచివాలయ కన్వీనర్లకు ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ సారథులు రానున్న ఎన్నికల్లో సైనికులుగా పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీ కల్పించిన ఈ మంచి అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం రూపొందించిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వై. విజయ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుల వేణుగోపాల్, బీసీసెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, మండల రైతు విభాగం అధ్యక్షుడు బి. శ్రీధర్, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పెళ్లకూరు సాత్వికను విద్యార్థులు అదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్7 ప్రభాతవార్త :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకం, లక్ష రూపా యలు నగదు రివార్డు అందుకున్న పెళ్లకూరు సాత్వికను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవలో ముందుండాలని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం కోనమ్మతోటకు చెందిన న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని పెళ్లకూరు సాత్విక ఎన్ఎస్ఎస్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నందు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో సాత్వికకు



అభినందన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్వికను ప్రాథమిక స్థాయి నుంచి ఆ విద్యార్థినిలో ఉన్న సామాజిక సేవా లక్షణాలను వెలికి తీసేలా ప్రత్యేకంగా కృషి చేసిన కరస్పాండెంట్ కిషోర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి సాత్వికను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## రాజకీయాల్లో మార్పు యువతతోనే సాధ్యం



**నెల్లూరు, అక్టోబరు6 ప్రభాతవార్త-విద్య** రాజకీయాల్లో మారు ్పను తీసుకురావటం యువతతోన సాధ్యమౌతుందని, యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని స్థానిక రామూర్తినగర్, మాగుంట లేఅవుట్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలల్లో మై ఫస్ట్‌ఓట్ ఫర్ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 18 సంవత ్సరాలు నిండిన విద్యార్థులతో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపాలన్నా, విద్య, ఉపాది అవకాశాలుపెరగాలన్నా యువత తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్, ప్రజా శ్రేయస్సు కోసం పవన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతించటం జరిగిందన్నారు. రేపటి తరం యెవత కూడా తమ అధినేతను ఆశీర్వదించేందుకు ముందుకు రావటం సంతోషంగా ఉందన్నారు.అలాగే సమాజంలో మార్పు కోరుకునే యువత ఇంట్లో కూర్చుంటే మార్పురాదని, అందరూ కలిసికట్టుగా కష్టపడితేనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక ్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజలు, విద్యార్థులు, కూలీలు, కార్మికులు, నానా ఇబ్బందులు పడుతున్నారన్నారని, సంక్షేమం పేరుతో పేద ప్రజల జీవితాలను అప్పుల పాలు చేశారని, ఆరోపించారు. రాష్ట్ర ఖజానా కాళీ చేసి, ఆలోటును పూడ్చేందుకు అధిక పన్నులను విధిస్తూ నియంతలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని దీనిని ఎదిరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైకాపాకు రానున్న ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హకు ్కతో బుద్దిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని, యువత కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావటం తధ్యమన్నారు.అనంతరం మై ఫస్ట్‌ఓట్ ఫర్ జనసేన ప్లకార్డులు ప్రదర్శించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో బన్నీ, వర, తరుణ్, ప్రశాంత్‌గౌడ్,హేమచంద్ర యాదవ్, కార్తీ_క్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్



**బుచ్చి అక్టోబర్ 6 ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం స్పెషలిస్టు డాక్టర్లతో ప్రజలకు వైద్యపరీక్షలు చేయిస్తుందని ఎంపిడిఒ పెంచలశ్యామ్ తెలిపారు.రేబాల గ్రామంలో గ్రామ సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ అద్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, మండలపార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ పెంచలశ్యామ్ మాట్లాడుతు గ్రామంలో వాలింటర్లందరు గ్రామం మొత్తం పూర్తిస్థాయిలో సర్వే చేసి అనారోగ్యవంతులను గుర్తించడం జరిగిందని అన్నారు. గుర్తించి వారిందరికి స్పెషలిస్టు డాక్టర్లు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అవసరమైన వారిని ఆరోగ్య శ్రీద్వారా కార్పోరేట్ వైద్యశాలలకు పంపించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు రమణమ్మ, ఇఒపిఆర్‌డి రాంమోహన్ ,ఎంఇఒ2 పి.వి రత్నంసచివాలయ కన్వీనర్ హరిప్రసాద్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, లఘంతోటి మస్తానయ్య,గృహసారది సురేంద్ర,పోశింరెడ్డి శ్రీ నివాసులురెడ్డి,నాగసుబ్బారెడ్డి ,సెక్రటరీ శ్యామ్ తదితరులు పాల్గోన్నారు.

## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించండి




**నెల్లూరు టౌన్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య శుక్రవారం రాజ్యసభ సభ్యులు, వైసీపీ కీలక సీనియర్ నేత విజయసాయిరెడ్డిని విజయవాడలో కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికి రాజకీయంగా సుదీర్ఘకాలంగా ప్రాధాన్యత లేకుండా ఉందని, ప్రధాన చట్టసభల్లో మాదిగల వైపు నుంచి ప్రాతినిధ్యం లేదని సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా నెల్లూరు జిల్లాలో రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ మాదిగలు వెనుకబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మాదిగలకు ఎస్సీ కమీషన్ చైర్మన్ కేటాయించాలని సుబ్బయ్య కోరారు. దీంతో పాటు మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎస్సీల్లో మాదిగల జనాభా ప్రాతిపదికన రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ సీట్లు కేటాయించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు బద్దెపూడి వెంకటరావు, తాటిపర్తి రఘు, చిన్నయ్య, షేక్ రియాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది పోట్లూరిని సత్కరించిన మాజీ సర్పంచ్ బాలకృష్ణ



**కావలి రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త :** ప్రముఖ న్యాయవాది, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ పోట్లూరి శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన కార్యాలయంలో మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, సామాజిక కార్యకర్త యం. మాలకొండారెడ్డిలు కలిసి దుశ్శాలువతో సత్కరించి మొక్కను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరారు.

## రష్యా జూనియర్ కుస్తీ వరల్డ్ చాంపియన్ షిప్‌కు వేగూరు యువకుడు



**కోవూరు, అక్టోబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామానికి చెందిన ఎం. నరేంద్ర అనే యువ కుడు కుస్తీ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలో ఢిల్లీకి ఎంపికయ్యారు. అక్కడ కూడా జరిగిన కుస్తీ 54 కేజీల విభాగంలో హర్యానా, ఢిల్లీ జట్లను చిత్తుగా ఓడించి బంగారు పతకం సాధించి నవంబర్ 18,19న రష్యాలోని మాస్కోలో జరిగే జూనియర్ వరల్డ్ చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడు. ప్రస్తుతం నరేంద్ర తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. ప్రతి రోజు నరేంద్ర కాలేజీ సమీపంలో ఉన్న స్టేడియంకు వాకింగ్‌కు



వెళ్లేవాడు. ఈ సమయంలో అక్కడ ఉన్న కోచ్ ప్రేమ్‌కుమార్ నరేంద్ర ఫిజిక్‌ను పరిశీలించి తన దగ్గర కుస్తీలో మంచి శిక్షణ అందించాడు. ప్రేమ్‌కుమార్ శిక్షణలో రాటుతేలిన నరేంద్ర జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రష్యాలోని మాస్కో జూనియర్ ఒలంపిక్స్‌కు ఎంపిక కావడంతో వేగూరు గ్రామంలో బంధువులు సన్నిహితుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రష్యాలో కూడా మంచి ప్రతి కనబరిచి భారతదేశానికి పతకం తేవడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎస్సీలను మోసగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు అక్టోబర్ 06 ప్రభాతవార్త:** ఎసీలకు అభివృద్ధి కోసం రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు చేసిన నిధులను జగన్మోహన్‌రెడ్డి స్వాహాచేసి, ఎసీల మోసగించారు అని కోవూరు నియోజకవర్గం టిడిపీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అవేధన వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ అదేశాలు మేరకు కోవూరు నియోజకవర్గం టిడిపీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వహిస్తున్న " ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని శుక్రవారం కొడవలూరు మండలంలోని యల్లాయపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని హరిజనవాడ, అరుంద తీయవాడలో 30వ రోజు " ప్రతి అడుగు ప్రజల కోసం యంపీటీసీ గరికపాటి రాజేంద్ర అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి గ్రామలలోని ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో ప్రజలును మోసగించిన తీరును మరియు భవిష్యత్తుకు గ్యారంటీ ఇసూ... తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను వివరిస్తూ, కరపత్రలను ఇంటింటికి పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ అక్టోబర్ 6వతేది తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జన్మదినోత్సవాలను ఎటువంటి ఆర్భాటాలు లేకుండా, మా అదినాయకుడు నారా చంద్రబాబు జైల్లో నుండి బయటకు రావాలి. అదే విధంగా మా తండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అయురార్యోగాల, సుఖసంతోషాలతో కొనసాగాలని కోసం ప్రతేక పూజలు నిర్వహిం చామని తెలిపారు. మా అధ్యక్షుడు నారా చంద్రబాబు జైలు నుండి బయటకు వచ్చిన రోజు మాకు సంబరాలు ఉంటాయి అని తెలిపారు. ఎసిలకు మొత్తం 27పథకాలు ఉండేవి , అయితే జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాలకు రెట్టింపు పథకాలు ఇస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేశారు అని వెల్లడించారు. రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఎసీలకు కేటాయించినా బడ్జెట్ నిధులను జనరల్ నిధుల కింద మార్చి ఎసీలకు తీరని అన్యాయం చేస్తూ ఉన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. గతంలో ప్రతి సంవత్సరం ఎసీ కార్పోరేషన్ ద్వారా కొవూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 3వేల మంది లోన్లు ఇవ్వటంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చాం అని తెలిపారు. అంతేకాకుండా ఏ గిరిజన మరియు ఎసీ కాలనీలకు వెళ్లిన రోడ్లు ఉన్నాయంటే అది మా తండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వేసినవి అని అన్నారు. ఈ వైసీపీ దుష్ట పరిపాలనను ప్రజలకు వివరిస్తుంటే?. ప్రజలందరు కూడా అద్భుతంగా మమల్ని స్వాగతిస్తున్నారు అని తెలిపారు. దీని బట్టి కోవూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ జెండా రెపరెప లాడుతుందని భరోసాను వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా , పౌర హక్కులు కాపాడుకోవడానికి శనివారం సాయింత్రం 7గంటల సమయంలో నియోజకవర్గంలో ప్రతిఒక్కరు లైట్స్ ఆఫ్ చేసి నిరసన బలపర్తు కోవ్వోత్తులు వెలిగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అమరేంద్రరెడ్డి మరియు ఎపీటీసీ రాజేంద్ర మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, చెక్కా మధన్‌మోహన్, కోడూరు బుజ్జిరెడ్డి, వెంకటరమణారెడ్డి, మనోహర్‌రెడ్డి యల్లాయపాలెం స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గోన్నారు.

## ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు వరం



**వింజమూరు, అక్టోబర్6, ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు ఆరోగ్య వరంగా ఉపయోగపడుతుందని మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, రావిపాడు, ఊటుకూరు సర్పంచ్‌లు రొడ్డా కొండమ్మ, కొండపల్లి లక్ష్మమ్మ, ఎంపిటిసిసభ్యులు గువ్వల మల్లిఖార్జునలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఊటుకూరు సచివాలయ పరిధిలోని తక్కెళ్ళపాడు, రావిపాడు , ఇందిరానగర్ వాసులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదల పాలిట వరమన్నారు. ప్రతి ఒక్కరూ శిబిరానికి వచ్చి వైద్యులచే వైద్యపరిక్షలు చేయించుకొని రోగనిర్ధారణ చేయించుకోవడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. శిబిరంలో గుర్తించిన వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొం దయ్య , ఊటుకూ రు పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, రావిపాడు కార్యదర్శి మహేంద్ర, వైద్యాధికారులు డాక్టర్ ఎల్.సృజన, డాక్టర్ హు ష్నా వాజ్, డాక్టర్ పవన్, సిహెచ్ఒ గిరికుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షకీల, జెసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, సచివాలయ మహిళా కన్వీనర్ ధనాల సాయిరత్నం,వైద్య, ఆరోగ్య సిబ్బంది ,ఇతర శాఖల అది .కారులు , ప్రజలు పాల్గొన్నారు.

